సమావేశంలో పాల్గొన్న వామపక్ష పార్టీల నాయకులు

స్మార్ట్‌మీటర్లతో బిల్లుల భారం

- అదానీ కోసమే స్మార్ట్‌మీటర్లు
- 5న విద్యుత్ కార్యాలయాల ఎదుట ధర్నాలు
- వామపక్ష పార్టీ నేతల పిలుపు

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

స్మార్ట్‌మీటర్లు ఏర్పాటు చేస్తూ విద్యుత్ ఛార్జీల భారాన్ని వేయడాన్ని ప్రజలందరూ వ్యతిరేకించాలని వామపక్ష పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం స్థానిక గణేనాయక్ భవన్‌లో వామపక్ష పార్టీల నేతల సమావేశం నిర్వహించారు. ఇందులో సిపిఎం, సిపిఐ జిల్లా కార్యదర్శులు ఓ.నల్లప్ప, సి.జాఫర్, సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు నాగరాజు, ఎస్‌యుసిఐ నాయకులు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు. విద్యుత్ భారాలను నిరసిస్తూ ఈ నెల 5వ తేదీన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యుత్ కార్యాలయాల ఎదుట చేపడుతున్న ధర్నా, నిరసనలకు వామపక్ష పార్టీలు మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం 9 సార్లు కరెంటు ఛార్జీలు పెంచి, రూ.32 వేల కోట్లు భారం వేసిందన్నారు. తాము అధికారంలోకి వస్తే విద్యుత్ భారాలు వేయమని చెప్పిన కూటమి అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందన్నారు. వైసిపి కంటే వేగవంతంగా విద్యుత్ భారాలు మోపడం దుర్మార్గమైన చర్య అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఓ.నల్లప్ప మాట్లాడుతూ 2022-23, 2023-24 సంవత్సరాల్లో వాడుకున్న కరెంటు బిల్లులు కట్టినా, మళ్లీ అదనంగా రూ.15,485 కోట్లు సర్దుబాటు చార్జీల భారం కూటమి సర్కార్ మోపిందన్నారు. ఈ ఏడాదిలోనే రూ.2,787 కోట్లు అదనపు భారం వేశారని తెలిపారు. ఈ భారాలు అన్నింటిని కప్పిపుచ్చి రూ.460 కోట్లు ఛార్జీలు ట్రూ డౌన్ ద్వారా తగ్గిస్తున్నట్లు నమ్మబలుకుతున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం రూ.18,272 కోట్లు అదనం భారం వేసిందని విమర్శించారు. ఇది చాలదన్నట్లు మరో రూ.12,700 కోట్లు భారం అదనంగా మోపుతోందన్నారు. అదానీ కోసం స్మార్ట్‌మీటర్లను ఏర్పాటు చేసి ప్రజలపై భారం మోపుతోందని విమర్శించారు. ఎస్‌యుసిఐసి జిల్లా కార్యదర్శి రాఘవేంద్ర మాట్లాడుతూ స్మార్ట్‌మీటర్ల ఏర్పాటును వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ట్రూఅప్, ఇంధన సర్దుబాటు (ఎఫ్‌ఎపిపిసి) ఛార్జీల విధానాన్ని పూర్తిగా తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య, ఎస్.నాగేంద్రకుమార్, వి.రామిరెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రాజారెడ్డి, నగర కార్యదర్శి శ్రీరాములు, లింగమయ్య, సిపిఎం నాయకులు రామాంజనేయులు, నాగమణి, సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ వీరనారప్ప పాల్గొన్నారు.

ధర్నా కరపత్రాలు విడుదల.. పంపిణీ

అదానీ స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని, విద్యుత్ భారాలు, ఇందన సర్దుబాటు ఛార్జీలు ఉప సంహరించాలని కోరుతూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 5వ తేదీన విద్యుత్ కార్యాలయాల ఎదుట నిర్వహిస్తున్న ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ సిపిఎం అనంతపురం రూరల్ మండల నాయకులు కోరారు. సిపిఎం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కందుకూరు గ్రామంలో ధర్నా కరపత్రాలను శనివారం ఆవిష్కరించి, ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల రంగయ్య, సిపిఎం అనంతపురం రూరల్ ప్రాంతీయ కార్యదర్శి టి.రామాంజినేయులు, ప్రాంతీయ కమిటీ సభ్యులు పోతలయ్య, సుబ్బారావు, మల్లేష్, ప్రకాష్, వంశీ, నారాయణస్వామి పాల్గొన్నారు.



రైతులకు మెగా చెక్కును అందిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్, అధికారులు

అన్నదాతకు ఆసరా..!

- జిల్లా వ్యాప్తంగా 'అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్' ప్రారంభ కార్యక్రమాలు
- పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు
- 2,75,642 మంది రైతులకు లబ్ధి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

సూపర్ సిక్స్ హామీల అమలులో భాగంగా "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం" మొదటి విడతను కూటమి ప్రభుత్వం శనివారం ప్రారంభించింది. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఈ పథకం ప్రారంభ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొని అన్నదాత సుఖీభవ మెగా చెక్కులను విడుదల చేశారు. కూడేరు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద జిల్లా స్థాయి "అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం" ప్రారంభ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ పథకం కింద 2,75,642 మంది రైతులకు రూ.192.95 కోట్ల లబ్ధి చేకూరినట్లు అధికారులు తెలియజేశారు. ఇందులో పీఎం కిసాన్ కింద రూ.55.13 కోట్లు, అన్నదాత సుఖీభవ కింద రూ.137.82 కోట్లు రైతుల ఖాతాల్లో చేరనున్నాయి. ఎన్నికల ఇచ్చిన హామీ మేరకు రైతులకు అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోందని ఎమ్మెల్యేలు తెలియజేశారు. అన్నదాత సుఖీభవ నిధులు విడుదల చేసి రైతు ప్రభుత్వం అని నిరూపించుకుందని తెలియజేశారు.

కూల్చమంటే ఛార్జిషీట్ వేస్తారా..!

- కార్పొరేషన్ అధికారుల తీరుపై హైకోర్టు ఆగ్రహం
- కోర్టు ధిక్కరణతో అధికారుల్లో అలజడి

ప్రజాశక్తి అనంతపురం కార్పొరేషన్

అనంతపురం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జోరుగా భవన నిర్మాణాలు సాగుతున్నాయి. ఇదే సమయంలో అనధికార నిర్మాణాలపై కోర్టు ఆదేశాలను తుంగలో తొక్కి వ్యవహరిస్తున్న తీరుపై హైకోర్టు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేసింది. పలు సందర్భాల్లో హైకోర్టు మొట్టికాయలు వేస్తున్నా కార్పొరేషన్ అధికార యంత్రాంగం తీరులో మార్పులు రాలేదు. కొందరు అధికారులు, సిబ్బంది కాసులు దండుకుని అక్రమ నిర్మాణాలపై చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. నగరంలోని కోర్టు రోడ్డులో ఓ కనస్ట్రక్షన్ కంపెనీ పక్కన 13 సెంట్లలో నిర్మాణంలో జరుగుతున్న భవనంపై వివాదం నడుస్తోంది. కోర్టు రోడ్డు డోర్ నెంబర్ 7-274లోని 629.41 చదరపు మీటర్లలో వాణిజ్య భవనం నిర్మించడానికి సర్వే నంబర్ 20 35 ఎల్పీ నంబర్ 100/39-40లో ప్లాన్ దాఖలు చేశారు. ప్రధాన రోడ్డు పక్కన నిర్మాణం జరుగుతుండటంతో 53.4 చదరపు మీటర్లు, 576.01 చదరపు మీటర్లు భవన నిర్మాణానికి అనుమతులు ఇచ్చారు. కాగా ఈ భవనం నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణం జరుగుతోందని అదే ప్రాంతంలో ఉన్న కుంటాల లలితమ్మ హైకోర్టును ఆశ్రయించారు. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న భవన నిర్మాణం పనులు ఆపాలని ఆమె హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న భవన నిర్మాణాన్ని కూల్చివేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. హైకోర్టు ఆదేశాలకు విరుద్ధంగా కార్పొరేషన్ ప్లానింగ్ విభాగం ఛార్జిషీట్ దాఖలు చేసి, బిల్డింగ్ కూల్చివేతలు చేపట్టకుండా ఉండిపోయింది. పిటీషనర్‌కు ఈ విధంగానే ఎండార్స్‌మెంట్ ఇచ్చారు. అధికారులు ఇచ్చిన ఎండార్స్‌మెంట్‌పై అసంతృప్తి వ్యక్తం చేస్తూ పిటిషనర్ జులై 25వ తేదీన ఈ విషయాన్ని మళ్లీ హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కార్పొరేషన్ అధికారులు తీసుకున్న ఛార్జిషీట్ నిర్ణయంపై హైకోర్టు బెంచ్ ఆగ్రహం వ్యక్తం చేసింది. బిల్డింగ్ కూల్చి వేయకుండా ఛార్జిషీట్ ఎందుకు ఫైల్ చేశారో చెప్పాలని ప్రశ్నించారు. హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేసిన కమిషనర్‌పై కోర్టు ధిక్కరణ చర్యలు ఎందుకు చేపట్టరాదో చెప్పాలంటూ ప్రశ్నించింది. హైకోర్టు ఆగ్రహంతో కార్పొరేషన్ సంబంధిత అధికారుల్లో అలజడి మొదలైంది. కోర్టు ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరించిన ఉద్యోగి ప్రస్తుతం సెలవులో ఉన్నట్లు తెలుస్తోంది. భవనాన్ని కూల్చకుండా ఛార్జిషీట్ ఎందుకు వేశారన్న విషయంపై సెలవులో ఉన్న ఉద్యోగితో కార్పొరేషన్ ఉన్నతాధికారులు మాట్లాడి వివరాలు సేకరించే ప్రయత్నం చేస్తున్నారు. ఇదే సమయంలో భవన నిర్మాణం చేపట్టిన వారికి కార్పొరేషన్ సిబ్బంది శనివారం నాడు ఎండార్స్‌మెంట్ ఇచ్చే చర్యలు చేపట్టారు. భవన నిర్మాణం విషయంలో హైకోర్టుకు వివరణ ఇచ్చేందుకు టౌన్ ప్లానింగ్ అధికారులు మల్లగుల్లాలు పడుతున్నారు. హైకోర్టు తదుపరి చర్యలు ఎలా ఉంటాయో అన్న అంశం సంబంధిత అధికారులను కలవరపెడుతోంది.

రైతుకు అండగా..వ్యవసాయం మెండుగా..!

సాగునీటి వనరులపై ప్రత్యేక దృష్టి-కాలువల్లో ఎమ్మెల్యే పర్యటన-త్వరగా నీరివ్వాలంటూ ఆదేశాలు

ప్రజాశక్తి-తాడిపత్రి

తాడిపత్రి నియోజకవర్గం వ్యవసాయ ఆధారిత ప్రాంతం. తాడిపత్రి మండలంలో నాపరాయి, గ్రానైట్, సిమెంటు స్టీల్ పరిశ్రమలు ఉన్నప్పటికీ వివిధ కారణాలతో నాపరాయి గ్రానైట్ పరిశ్రమలు కుదేలై అనేక వర్గాలు ఉపాధి కోల్పోయిన పరిస్థితులు. స్టీల్ సిమెంట్ పరిశ్రమలలో స్థానికులకు తక్కువ ఉపాధి అవకాశాలు.

తాడిపత్రి నియోజకవర్గంలో చేనేత పరిశ్రమ ఉన్నప్పటికీ పెద్దవడుగూరు, యాడికి, పెద్దపప్పూరు, తాడిపత్రి ప్రాంతాలు పూర్తిగా వ్యవసాయ ఆధారితమే. ముఖ్యంగా పెద్దవడుగూరు మండలంలో తెల్లబంగారమైన పత్తి పంట సాగుకు పెట్టింది పేరు. నియోజకవర్గం పొడవునా ఉన్న పెన్నానది.. వ్యవసాయానికి ప్రాణనాడిగా ఉంటూ పండ్లతోటల సాగుకు అనుకూలంగా ఉంటుంది. పప్పుశనగ, వేరుశనగ, చిరుధాన్యాలు, వాణిజ్య పంటలు నియోజకవర్గవ్యాప్తంగా పండేవి. కాలక్రమేన వర్షాభావ పరిస్థితుల దష్ట్యా వ్యవసాయ సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గుతూ వస్తోంది. సాగునీటి వనరులు నిర్లక్ష్యానికి గురికావడంతో అనేక సందర్భాల్లో రైతులు సాగునీరు లేక పంటలను ఎండబెట్టుకుని నష్టపోయిన పరిస్థితులు కోకోల్లలు. తాడిపత్రివాసుల దాహార్తి తీర్చడానికి స్వయాన జెసి ప్రభాకర్ రెడ్డి కాలువల వెంబడి నడుస్తూ పెన్నా నదికి నీటిని తరలించుకుని గండం అధిగమించారు. జీవనదిగా కొనసాగిన పెన్నానది కాలక్రమేనా తీవ్ర వర్షభావ పరిస్థితులతో నీటినిల్వలు పూర్తిస్థాయిలో కోల్పోయిన పరిస్థితుల దృష్ట్యా గండికోట నుంచి తాగునీరు తరలించుకునే పరిస్థితిలో ఏర్పడ్డాయి. తాడిపత్రి నియోజకవర్గంలో నిరుద్యోగం, వ్యవసాయం రంగంలో ప్రధాన సమస్యలు గుర్తించిన ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి మొదటిసారి అసెంబ్లీలోనే వ్యవసాయ ఆధారిత కుటుంబాల పరిస్థితి, వ్యవసాయ కుటుంబాల్లోని యువకులు వివాహాలకు నోచుకోవడం లేదని అసెంబ్లీలో ప్రస్తావించారు. దీనికితోడు నిరుద్యోగం, వ్యవసాయంపై పూర్తిగా అవగాహనతో ఉన్న ఎమ్మెల్యే సమస్యలను అధిగమించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ప్రభుత్వ కొలువులకు వేచి చూడకుండా నియోజకవర్గంలోని యువత ఉపాధి కోసం సొంతంగా జాబ్‌మేళా నిర్వహించి మొదటి విడతలో 418 ఉద్యోగావకాశాలు కల్పించారు. జాబ్‌మేళా నిరంతరం కొనసాగేందుకు నిర్ణయించారు. వ్యవసాయం పూర్వ వైభవం రంగరించుకునేలా వ్యవసాయ ఆధారిత కుటుంబాలకు అండగా నిలుస్తూ నీటి వనరులపై దృష్టి సారించారు. ఈ సందర్భంగా అస్మిత్‌రెడ్డి స్వయంగా కాలువలు, నీటి ప్రాజెక్టులను సందర్శిస్తూ సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ముఖ్యంగా పెద్దపప్పూరు మండలం చాగల్లు రిజర్వాయర్ నుంచి పుట్లూరు మండలంలోని కొండాపురం వరకూ ఫ్లడ్‌ఫ్లో కాలువ పనులను త్వరితగతిన పూర్తి చేయించేందుకు ఆదేశాలు జారీ చేశారు. పెద్దవడుగూరు ప్రాంతంలో చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలనే సంకల్పంతో సుమారు 50 కిలోమీటర్ల మేర ప్రధాన కాలువలోని పూడిక, ముళ్లపొదలను తొలగించారు. యాడికి మండలంలోని సాగునీటి కాలువలకు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఏదిఏమైనా నియోజకవర్గ పరిధిలో సాగునీటి వనరులపై ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి యుద్ధ ప్రాతిపదికన చేపట్టిన పనులపై నియోజకవర్గంలో రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు.

రైతులు, అధికారులతో కలిసి సాగునీటి వనరులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి (పాతచిత్రాలు)

ఉపాధ్యాయుడి వెకిలి చేష్టలు

తల్లిదండ్రుల ఆగ్రహం

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

విద్యార్థినులపై ఉపాధ్యాయుడి వెకిలి చేష్టలు చేయడంపై తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయునిపై చర్యలు తీసుకోవాలని ఎంఇఒ, ప్రధానోపాధ్యాయులకు ఫిర్యాదు చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి... బ్రహ్మసముద్రం మండలం గుండిగానిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 239 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ క్రమంలో అదే పాఠశాలలో పని చేస్తున్న ఓ ఉపాధ్యాయుడు విద్యార్థినులతో వెకిలి చేష్టలు చేస్తూ, తాకరానిచోట తాకుతున్నాడు. ఈ విషయాన్ని ఇటీవల విద్యార్థినులు వారి తల్లిదండ్రులకు తెలియజేశారు. దీంతో శనివారం ఉదయం తల్లిదండ్రులు పాఠశాల వద్దకు చేరుకుని సదరు ఉపాధ్యాయుడిపై ప్రధానోపాధ్యాయురాలు సుభాషినికి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేసి చర్యలు తీసుకుంటామని ప్రధానోపాధ్యాయురాలు హామీ ఇచ్చారు. ఈ విషయం తెలుసుకున్న మండల విద్యాధికారి ఓబుళపతి పాఠశాల వద్దకు చేరుకున్నారు. విద్యార్థులు తల్లిదండ్రులతో మాట్లాడి వివరాలు సేకరించారు. విచారించి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

జాతివైరం మరిచి.. పిల్లికి పాలిచ్చి..

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

సాధారణంగా కుక్కలకు కోతి అన్నా.. పిల్లి అన్నా వైరం. అవి కనిపిస్తే చాలు వెంటపడి మరీ ఉరికిస్తాయి. ముఖ్యంగా కుక్క-పిల్లి వైరం గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అలాంటిది పిల్లికి కుక్క పాలు ఇవ్వడమే కాదు.. కలిసి మెలిసి ఆడుకోవడం విశేషం. మండలంలోని కిష్టిపాడు గ్రామంలో తిరుపాల్‌రెడ్డి ఇంటి వద్ద దాదాపుగా మూడు నెలల పాటు కుక్క, పిల్ల స్నేహంతో కలిసిమెలిసి ఉంటున్నాయి. అంతేకాదు శునకం పాలు పిల్లి తాగుతూ ఆడుకుంటోంది. దీంతో వీటిని చూసి స్థానికులు ఆశ్చర్యం.. ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కుక్కకు పాలు తాగుతున్న పిల్లి

బళ్లారి రాఘవకు నివాళులు అర్పిస్తున్న ఇన్‌ఛార్జి కలెక్టర్, అధికారులు

కళామతల్లి ముద్దుబిడ్డ బళ్లారి రాఘవ

ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నాటక పితామహుడు బళ్లారి రాఘవ కళామతల్లి ముద్దుబిడ్డ అని ఆయన జీవితం తెలుగు జాతికి మణిహారమని ఇన్‌ఛార్జి కలెక్టర్ శివ్ నారాయణ శర్మ కొనియాడారు. శనివారం స్థానిక కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో బళ్లారి రాఘవ 145వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బళ్లారి రాఘవ చిత్రపటానికి ఇన్‌ఛార్జి కలెక్టర్‌తో పాటు డిఆర్వో మలోలా, జిల్లా పర్యాటక శాఖ అధికారి జయ కుమార్, సమాచార శాఖ డిఐపిఆర్ఒ బాలకొండయ్య, డిఈవో ప్రసాద్ బాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కలెక్టర్ బళ్లారి రాఘవ ప్రతిభను కొనియాడారు. బళ్లారి రాఘవ నాటక రంగంలోనే కాకుండా సామాజిక సంస్కర్తగా ఆయన సేవలు అందించారన్నారు. అత్యంత ధనవంతుడైనప్పటికీ నిరాడంబర జీవితాన్ని గడిపిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, కళాకారులు పాల్గొన్నారు.

గంజాయి చాక్లెట్లు పట్టివేత

ఒకరి అరెస్టు

ప్రజాశక్తి -అనంతపురం క్రైం

స్వాధీనం చేసుకున్న గంజాయి చాకెట్లను చూపిస్తున్న పోలీసులు

రైళ్లలో చాక్లెట్ల రూపంలో గంజాయిని తరలిస్తున్న ఓ వ్యక్తిని అనంత పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని నుంచి 219 గంజాయి చాక్లెట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈగల్ సెల్, అనంతపురం మూడవ పట్టణ పోలీస్, జీఆర్పీ, రైల్వే పోలీస్ బందాలు సంయుక్తంగా శనివారం తనిఖీలు చేపట్టాయి. ఈ తనిఖీల్లో అనంతపురం నుంచి ధర్మవరం వెళ్లే 18463 నెంబర్ ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ రైలులో ఉదయం 6-20 గంటల సమయంలో చేపట్టారు. తనిఖీల సందర్భంగా ఒడిషాకు చెందిన సాల్మన్ అనే వ్యక్తి వద్ద గంజాయి పదార్థం కలిగిన 219 చాక్లెట్లు పట్టుకున్నారు. అతన్ని రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

బలవంతపు భూసేకరణ ఆపాలి

వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి

ప్రజాశక్తి-గుత్తి

విలేకరులతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు

అభివృద్ధి, పరిశ్రమల పేరుతో రైతులు, వ్యవసాయ కూలీలు పొట్ట కొట్టే బలవంతపు భూసేకరణను వెంటనే ఆపాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన పేరుతో లక్షల ఎకరాల భూసేకరణ చేపట్టారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో సోలార్, గాలి మరల ప్రాజెక్టుల పేరుతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బలవంతంగా రైతుల నుంచి సాగు భూములను లాక్కొని అదానీ, అంబానీతోపాటు పలువురు బడా వ్యాపారవేత్తలకు కట్టబెడుతోందన్నారు. పరిశ్రమల ఏర్పాటు రాష్ట్రాభివృద్ధికి వ్యవసాయ కార్మిక సంఘం వ్యతిరేకం కాదన్నారు. 'పరిశ్రమలు రావాలి.. వ్యవసాయం బతకాలని.. అందులో వ్యవసాయ కూలీలు ఉండాలి' అనే నినాదంతో ముందుకెళ్తామన్నారు. గుత్తి మండలంలోని బేతాపల్లి, ఊటకల్లు, ధర్మాపురం గ్రామాల్లోని రెండువేల ఎకరాలు పైగా భూసేకరణ చేయడానికి సోలార్ ప్రాజెక్టు నిర్వాహకులు సిద్ధపడ్డారని చెప్పారు. 2013 భూ సేకరణ చట్టాన్ని అమలు చేయాలన్నారు. వ్యవసాయ భూములపై ఆధారపడిన కూలీలకు ఒక్కొక్కరికి నెలకు రూ.5వేలు చెల్లించాలన్నారు. భూమి కోల్పోతున్న వారికి భూమికి బదులు ప్రభుత్వ భూమిని ఇవ్వాలన్నారు. బేతాపల్లి వద్ద ఏర్పాటు అయ్యే రెన్యూ సోలార్ ప్రాజెక్టుపై ఈనెల 4న పట్టణంలోని షాదీఖానాలో చర్చావేదిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ వేదికలో వ్యకాసం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, న్యాయవాది ధనుంజయ హాజరవుతారని, ప్రజాసంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, రైతులు, వ్యవసాయ కూలీలు హాజరై సూచనలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి వ్యకాసం మండల కార్యదర్శి ఎం.మల్లేష్, అధ్యక్షులు చందు, సిఐటియు మండల కార్యదర్శి వి.నిర్మల, కెవిపిఎస్ మండల కార్యదర్శి యు.మల్లికార్జున, ఐద్వా మండల కార్యదర్శి ఎస్.రేణుక, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకురాలు వన్నూరమ్మ, బి.జయమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

డిఆర్‌ఒకు ఫ్యాప్టో నాయకుల వినతి

ప్రజాశక్తి-అనంతపురం

డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేస్తున్న ఫ్యాప్టో జిల్లా నాయకులు

ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన పెండింగ్ బకాయిలు చెల్లించడంతోపాటు దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఫ్యాప్టో నాయకులు కోరారు. ఫ్యాప్టో రాష్ట్ర సంఘం పిలుపుమేరకు జిల్లా ఛైర్మన్ శ్రీనివాస్‌నాయక్, జనరల్ సెక్రటరీ పురుషోత్తం ఆధ్వర్యంలో శనివారం నగరంలో డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలల్లో ఉపాధ్యాయులు స్వేచ్ఛగా పాఠాలు చెప్పేందుకు అవకాశం ఇవ్వాలని, నూతనంగా అప్‌గ్రేడ్ అయిన స్థానాలకు బదిలీ అయిన ఉపాధ్యాయులకు తక్షణమే పొజిషన్ ఐడీలు క్రియేట్ చేసి జీతాలు చెల్లించాలి, 12వ పిఆర్‌సి, మధ్యంతర భృతి, కారుణ్య నియామకాలు, సిపిఎస్ రద్దు, మెమో 57 అమలు, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈనెల 12న రాష్ట్రస్థాయిలో ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. వీరికి వైఎస్‌ఆర్‌టిఎ నాయకులు నాగిరెడ్డి, శ్రీధర్‌గౌడ్, ఎంఇఒ-2 అసోసియేషన్ నాయకులు రామచంద్ర, పెన్షనర్ల అసోసియేషన్ నాయకులు పెద్దన్నగౌడ్, ప్రభాకర్, లక్ష్మీనారాయణ తదితర సభ్య సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్యాప్టో కో ఛైర్మన్లు ఓబులేష్, లింగమూర్తి, డిప్యూటీ సెక్రటరీ జనరల్స్ రమణారెడ్డి, వెంకటేష్, సెక్రటరీ రత్నం, ట్రెజరర్ రహ్మాన్, కార్యవర్గ సభ్యులు లింగమయ్య, రామాంజనేయులు, సిరాజుద్దీన్, గోపాల్‌రెడ్డి, మల్లికార్జున, పీడీ అసోసియేషన్ నాయకులు అక్కులప్ప, రాష్ట్ర నాయకులు వెంకట సుబ్బయ్య, సూర్యుడు, కోటేశ్వరప్ప, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

చెత్త సేకరణపై శిక్షణ

ప్రజాశక్తి-నార్పల

శిక్షణకు హాజరైన అధికారులు, నాయకులు

మండల పరిధిలోని బొందలవాడలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం (డిపిఆర్‌సి) ద్వారా జిల్లాలోని జిల్లా పరిషత్ సిఇఒ, డిపిఒ, డిఎల్‌పిఒలు, ఎంపిడిఒలు, డిప్యూటీ ఎంపిడిఒలకు శనివారం శిక్షణ ఇచ్చారు. జిల్లాలో 'సుప్రీం లోకల్ ట్రైనింగ్ సెంటర్'గా బొందలవాడ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఎంపికైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఇంటి వద్ద చెత్త సేకరణ, తడి చెత్త, పొడి చెత్త విభజనపై ఒక్కరోజు శిక్షణ ఇచ్చారు. అనంతరం గ్రామ పంచాయతీ ఉప సర్పంచు ఆలం వెంకట నరసానాయుడు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ప్రజలు, మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శి సహాయ సహకారాలతోనే బొందలవాడ పంచాయతీ జిల్లాస్థాయిలో ఆదర్శవంతంగా తయారైందన్నారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న అధికారులు జిల్లావ్యాప్తంగా అన్ని గ్రామాలు ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం గ్రామంలోని చెత్త సంపద కేంద్రానికి చేరుకుని అక్కడ వర్మీకంపోస్టు తయారీ జరిగే విధానాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిఇఒ జి.శివశంకర్, డిపిఒ టి.నాగరాజానాయుడు, పిఎల్‌పిఒ విజయ భాస్కర్‌రెడ్డి, ఎంపిడిఒ మమతాదేవి, డిప్యూటీ ఎంపిడిఒ శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

42వ డివిజన్‌లో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఓంకార్‌రెడ్డి

పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

టిడిపి 42వ డివిజన్ ఇన్‌ఛార్జి ఓంకార్‌రెడ్డి

ప్రజాశక్తి-అనంతపురం కార్పొరేషన్

పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని టిడిపి 42వ డివిజన్ ఇన్‌ఛార్జి ఓంకార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రజాశక్తితో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే.. అభివృద్ధి, నిరుద్యోగులకు ఉపాధి కల్పన, పారిశ్రామిక అభివృద్ధికి పాటు పడుతున్నట్లు వివరించారు. ముఖ్యంగా ఎన్నికలు హామీల్లో చెప్పిన విధంగా అన్నిరకాల పింఛన్ల పెంపు, తల్లికివందనం పథకాన్ని కెజి నుంచి ఇంటర్ విద్యను అభ్యసించే ప్రతి విద్యార్థికీ అమలు చేసినట్లు తెలిపారు. ఇక శనివారం అన్నదాత సుఖీభవ పథకం కింద అర్హులైన రైతులందరికీ రూ.7వేలు రైతుల ఖాతాలో జమ చేశామన్నారు. సిఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతున్నారన్నారు. సిఎం స్ఫూర్తితో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ నియోజకవర్గంలోని పంచాయతీలతోపాటు కార్పొరేషన్‌లో నగర సుందరీకరణ, సిసి రోడ్లు, కాలనీల్లో డ్రెయినేజీలు, తాగునీటి సరఫరా మెరుగు పరుస్తున్నట్లు తెలిపారు.

నేడు సిద్ధరాంపురంలో పౌరాణిక నాటకం

బుక్కరాయసముద్రం : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం మండలంలోని సిద్ధరాంపురం గ్రామంలో టిడిపి నాయకులు, ఎమ్మెల్యే అభిమానుల ఆధ్వర్యంలో ఉచిత పౌరాణిక నాటకాన్ని ప్రదర్శించనున్నారు. ఈమేరకు స్థానిక నాయకులు, కళాకారులు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కళాకారులు కేశవ, బి.కొండన్న, బి.నారాయణస్వామి, వెంకటకొండయ్య, చలపతినాయుడు, వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

జనంపై అధిక'వడ్డీ'ంపు..!

ప్రజాశక్తి-అనంతపురం

అధిక వడ్డీ వ్యాపారం మళ్లీ తెరపైకి వచ్చింది. పేదల ఆర్థిక అవసరాలను ఆసరగా చేసుకున్న కొందరు అధిక వడ్డీకి డబ్బులు ఇస్తున్నారు. నెలకు రెండు రూపాయలు సాధారణ వడ్డీ కాగా కొందరు ఏకంగా వారానికి రూ.10 వసూలు చేస్తున్నారు. ఇంత మొత్తం చెల్లించలేని బాధితులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఇచ్చిన డబ్బు వడ్డీతో సహా చెల్లించాల్సిందే అంటూ వడ్డీ వ్యాపారులు భౌతిక దాడులకు తెగబడుతున్నారు. ఇలాంటి ఘటనే శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణంలో గత వారం చోటు చేసుకుంది. ధర్మవరం పట్టణానికి చెందిన చేనేత వ్యాపారి రమణ అదే పట్టణానికి చెందిన రాజా అనే వ్యక్తి నుంచి వడ్డీకి డబ్బులు తీసుకున్నాడు. ఇచ్చిన అసలు కట్టే పెద్ద మొత్తంలో అప్పటికే వడ్డీ చెల్లించిన రమణ ప్రస్తుతం తన ఆర్థిక పరిస్థితి బాగా లేదని అంత వడ్డీ చెల్లించలేనని చెప్పాడు. దీంతో వడ్డీ వ్యాపారులు ఏకంగా రమణ ఇంటికి వెళ్లి అతని భార్య, పిల్లలపై భౌతిక దాడులకు తెగబడ్డారు. ఈ దాడి ఘటన సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో పెద్ద సంచలనం అయ్యింది. స్పందించిన సత్యసాయి జిల్లా పోలీసులు దాడి చేసిన ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. రమణ ఘటన సామాజిక మాధ్యమాల ద్వారా వెలుగులోకి రావడంతో అధిక వడ్డీ వ్యాపారుల ఆగడాలు వెలుగు చూశాయి. ఇలా వెలుగు చూడకుండా ఇంకెతమంది అధిక వడ్డీ ఉచ్చులో ఇరుక్కుపోయి జీవితాలను నాశనం చేసుకుంటున్నారన్నది ప్రశ్నార్థకంగా మారింది. అధిక వడ్డీ మహమ్మారి ధర్మవరం వరకే పరిమితం కాలేదని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. చిరువ్యాపారులు, పేదలకు బ్యాంకుల ద్వారా అప్పులు ఇవ్వకపోవడంతోనే ప్రయివేటు వ్యాపారులను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఉంది. బ్యాంకులో ఏదైనా రుణం కావాలంటే సవాలక్ష నిబంధనలు అడ్డుగా ఉంటున్నాయి. ప్రభుత్వం సైతం రుణాల మంజూరుపై బ్యాంకర్లకు ఎలాంటి ఆదేశాలూ ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో పేదలు ప్రయివేటు వడ్డీ వ్యాపారుల వద్ద అధిక వడ్డీకి అప్పులు తీసుకుని వాటిని తీర్చలేక కుటుంబాలు మొత్తం అప్పులఊబిలో కూరుకుపోతున్నాయి. ప్రభుత్వం స్పందించి చిరువ్యాపారులు, పేదలకు బ్యాంకుల ద్వారా రుణ మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం, ప్రజాసంఘాలు డిమాండ్ చేశారు.

ఈ వారంలో శ్రీ సత్యసాయి జిల్లా పోలీసుల వ్యవహార శైలి కాస్త విమర్శలకు తావిచ్చింది. తలుపుల మండలం రాజనాలపల్లి గ్రామానికి చెందిన యువకుడు నవీన్‌ను దొంగతనం ఆరోపణల నేపథ్యంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కాగా మరుసటి రోజు ఆ యువకుడు తనకు దొంగతనంతో ఎలాంటి సంబంధం లేదని, పోలీసులు బలవంతపెట్టి తనను కేసులో ఇరికిస్తున్నారంటూ ఓ సెల్ఫీవీడియో తీసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన జిల్లాలో తీవ్ర సంచలనం రేపింది. యువకుని కుటుంబానికి మద్దతుగా కులసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించి యువకుని ఆత్మహత్యకు కారణం అయ్యారంటూ మృతుని కుటుంబ సభ్యులు విమర్శలు చేశారు. ఇక కదిరి మండలం కాలసముద్రం గ్రామంలో కొందరు యువకులు అదే గ్రామానికి చెందిన మరికొందరిపై దాడులకు పాల్పడ్డారు. గంజాయి మత్తులోనే ఈ దాడి జరిగిదంటూ బాధితులు, వారి కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ ఘటనపై జిల్లా పోలీసులు స్పందించి దాడి చేసిన యువకులు గంజాయి సేవించలేదని, కేవలం మద్యం మత్తులోనే ఇది జరిగిందని వివరణిచ్చారు. ఈ నేపథ్యంలో ఎస్పీ వి.రత్న ఆ గ్రామంలో పౌరహక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులు వచ్చిన సమయంలో ఆ గ్రామానికి చెందిన కొందరు మహిళలు ఎస్పీని అడ్డుకున్నారు. గంజాయి మత్తును తమ గ్రామం నుంచి తరిమేయాలంటూ నినాదాలు చేశారు. ఓ మహిళ ఏకంగా పోలీసుల ఎదుటే వాస్మోయిల్ తాగి ఆత్మహత్యకు యత్నించింది. పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి సద్దుమణిగింది.

రాజకీయ విమర్శల హీట్ కూడా ఈ వారంలో కన్పించింది. రాప్తాడు నియోజకవర్గంలో వైసిపి, టిడిపి ముఖ్య నేతల మధ్య మాటలయుద్ధం నడిచింది. చాలా రోజుల తర్వాత నియోజకవర్గానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రాప్తాడు నియోజకవర్గ వైసిపి విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని పరిటాల కుటుంబంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. పరిటాల కుటుంబం అక్రమాలన్నింటినీ బయటకు తీస్తానంటూ హెచ్చరికలు చేశారు. దీనిపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కూడా ఘాటుగానే బదులిచ్చారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని అక్రమాలు చేసిన తోపుదుర్తి లాంటి అవినీతి పరుల తాటాకు చప్పుళ్లకు భయపడమంటూ బదలిచ్చారు.



కళ్యాణదుర్గంలోని ప్రజావేదిక వద్ద నియోజకవర్గ రైతులతో కలిసి అన్నదాత సుఖీభవ పథకాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు, వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు



గుంతకల్లు మార్కెట్ యార్డులో అన్నదాత సుఖీభవ మెగా చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్

పెన్నానదిలో గంగపూజ

గంగపూజ చేస్తున్న అర్చకులు

ఉరవకొండ : లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సమీపంలో ఉన్న కాలువకు పెన్నానది నీరు రావడంతో ఆలయ అర్చకులు శనివారం గంగపూజ చేశారు. దేవస్థానం చుట్టూ పరిసర ప్రాంతాల భక్తుల సౌకర్యార్థం కొత్తగా రెండు హై మాస్ట్ లైట్లు ఏర్పాటు చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ భాస్కర్, రాయంపల్లి నాగరాజు, అమిద్యాల మారెన్న, మోపిడి గోవిందు, నరేష్, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి 'ప్రజావాణి' సదస్సుకు 'నల్లాని'

అనంతపురం : 'మహిళలు, బాలికల మెరుగైన జీవితానికి మంచి మార్గాలు' అనే అంశంపై చర్చించేందుకు విజయవాడలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి సంప్రదింపుల సమావేశానికి నిపుణుల బృందంలో పాల్గొనేందుకు ప్రముఖ సామాజికవేత్త, కాలమిస్ట్ డాక్టర్ నల్లాని రాజేశ్వరికి చోటు దక్కింది. ఈ మేరకు రాజేశ్వరికి తగిన సూచనలు, సలహాలివ్వాలని 'ప్రజావాణి' సదస్సు నిర్వాహకురాలు, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డాక్టర్ బొల్లినేని కీర్తి ఆహ్వాన పత్రిక పంపారు. ఈ సందర్భంగా రాజేశ్వరిని ఎస్‌కెయు విసి అనిత, సోషియాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ జివి రమణ, కవి గుత్తా హరి తదితరులు ప్రత్యేకంగా అభినందించారు.

కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఎంపిక

కానిస్టేబుళ్లకు ఎంపికైన అభ్యర్థులు

రాయదుర్గం : పట్టణానికి చెందిన గాజుల నాగరాజ్ కుమారుడు గాజుల రాకేష్, ఆత్మకూరు వీధిలో నివసిస్తున్న స్టీల్ ఆదం అల్లుడు షేక్ మహమ్మద్ కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించారు. రాకేష్ అనంతపురం ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో బీఎస్సీ పూర్తి చేసుకుని తన తండ్రి వ్యాపారంలో చేదోడుగా ఉన్నాడు. షేక్ మహమ్మద్ అనంతపురంలోని ఎంబిఎ పూర్తి చేసుకుని మామ వ్యాపారంలో తోడుగా ఉండి పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఉద్యోగలు రావడంతో కుటుంబీకులు, బంధువులు, స్నేహితులు సంబరాలు చేసుకున్నారు.

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

యాడికి : మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డు రాఘవేంద్ర కాలనీలో ఉన్న అగాపే ఆశ్రమంలో ఎవరూ లేని 75 ఏళ్ల లక్ష్మయ్యకు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం అంత్యక్రియలు నిర్వహించారు. లక్ష్మయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో ఆశ్రమ నిర్వాహకులు బత్తల ప్రసాద్ మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లడంతో ఫౌండేషన్ సభ్యులు ధ్రువ నారాయణ, శంకరప్ప, సుధాకర్ వచ్చి అంత్యక్రియలు చేశారు.

తహశీల్దార్‌కు సన్మానం

కుందుర్పి : తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన దాసరి ఓబులేసును మండల తెలుగు యువత నాయకులు శనివారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తెలుగు యూత్ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ నూతన తహశీల్దార్ నిత్యం ప్రజలకు అండగా ఉంటూ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, తెలుగు యువత నాయకులు బండమీదపల్లి సోము, సజ్జల శరత్‌బాబు, సజ్జల దిలీప్, బండమీదపల్లి గంగాధర, కురాకుల వెంకటేశులు, కురుబ మహేష్, లేపాక్షి రాజశేఖర్, బోయ మంజునాథ్, చాపిరి రవి, సజ్జల హేమంత్, సజ్జల మణికంఠ, లేపాక్షి అరవింద్, బండి చంద్ర, సజ్జల గౌరీ, మలయనూరు ఫీల్డ్ అసిస్టెంట్ శాంతకుమార్, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

మధ్యాహ్న భోజనం తింటున్న సూరి

పుట్లూరు : మండల పరిధిలోని కడవకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యా కమిటీ వైస్‌ఛైర్మన్ సూరి శనివారం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఇందులో భాగంగా విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం విద్యార్థులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు అవసరం

అనంతపురం : విద్యార్థులు చదువుకునే వయస్సు నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని అనంతపురం రూరల్ డీఎస్పీ టి.వెంకటేశులు పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని సంసిద్ పాఠశాల ఆవరణలో నాయకత్వ లక్షణాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం గతేడాది సిబిఎస్‌ఇ బోర్డు పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు అభినందన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి నాయకులు కావాలన్నారు. అనంతరం సైబర్ నేరాలు, హెల్మెట్ వాడకంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి 6 ఆంధ్ర బెటాలియన్ సిఇఒ కులకర్ణి, సంసిద్ పాఠశాల సిఇఒ ఇందుషాను, పాఠశాల ప్రిన్సిపాల్ మధునిక, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న రూరల్ డీఎస్పీ వెంకటేసులు, అతిథులు

పోరాటాలకు సిద్ధంకండి : ఎస్ఎఫ్ఐ

నూతన కమిటీ సభ్యులతో ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-రాయదుర్గం

రాష్ట్రంలోని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటానికి సిద్ధం కావాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు బంగి శివ పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ రాయదుర్గం పట్టణ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో విద్యాదీవెన, వసతిదీవెన, ఫీజు రీయింబర్స్‌మెంట బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 77ను రద్దు చేసి ప్రయివేట్, ఏయిడెడ్ విద్యాసంస్థల్లో పీజీ చదువుతున్న విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు అనేక సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం పట్టణ కమిటీ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా గౌతమ్, మహమ్మద్ వలి, ఉపాధ్యక్షులుగా సాయి జస్వంత్, అల్తాఫ్, అనిల్, సహాయ కార్యదర్శులుగా రాజేష్, అభి, కిరణ్, అరవింద్, సభ్యులుగా నవీన్, పవన్, రాజశేఖర్, జాన్, రంజిత్, గణేష్, జయకృష్ణ, ఇర్ఫాన్, చిన్న, తదితరులను ఎన్నుకున్నారు.

నెట్టికంటి సన్నిధిలో శ్రావణమాస పూజలు

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

శ్రావణ మాసోత్సవాలను పురస్కరించుకుని కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. ఇందులో భాగంగా తెల్లవారుజాము నుంచే మూలవిరాట్‌కు అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. బెంగళూరు నుంచి తెచ్చిన ప్రత్యేక పుష్పాలతో స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించారు. అనంతరం భక్తులకు దర్శనం చేశారు. సాయంత్రం యాగ మంటపంలో శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామి సహిత ఉత్సవమూర్తులను హనుమద్వాహనంపై కొలువుదీర్చి అర్చన అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను ప్రత్యేక పుష్పాలతో అలంకరించి ప్రాకారోత్సవాన్ని నిర్వహించారు. భక్తులకు ఆలయ ఇఒ వాణి, ఆలయ సిబ్బంది భక్తులకు సౌకర్యాలు కల్పించారు.

మహారాజ శ్రీ తాడిపత్రి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No.395/2024

Between:

గడ్డము గంగరాజు, S/o గడ్డము దుర్గన్న, వయస్సు 41సం॥లు, టైలర్, వేములపాడు గ్రామము, యాడికి మండలము, అనంతపురం జిల్లా ...వాది

AND

గడ్డము కుళ్లయప్ప S/o గడ్డము దుబ్బా కుళ్లాయి, వయస్సు 41సం॥లు, బిజినెస్, వేములపాడు గ్రామము, యాడికి మండలము, అనంతపురం జిల్లా. ...ప్రతివాది

ప్రతివాదికి సమన్లు

పై దావాలోని వాది మీ పైన పై కోర్టు నందు తన ప్రామ్సరీ నోటు బాకీ రాబట్టుకొనుటకు సివిల్ దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీ హాజరు నిమిత్తము కోర్టు వారు మీకు పలుమార్లు సమన్లు పంపినా మీకు ముట్టనందున కోర్టు వారు మీ హాజరు నిమిత్తము ది. 01.09.2025వ తేదిన వాయిదా వేసి వున్నారు. కావున మీరు పై తెలిపిన పై కోర్టు ఎదుట ఉదయం 10:30 గంటలకు హాజరై మీ అభ్యంతరములు తెలుపుకోవచ్చును, లేని యెడల దావాను మీ పరోక్షమందు తీర్మానించబడును.

(కోర్టు ఉత్తర్వుల మేరకు)

కె.వెంకటేసు,
వాదిపరం వకీలు, గుత్తి

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS, AT :: VIJAYAWADA
Arbitration Claim Petition No. 09/2024

Between:-
Kapil Chits (Kosta) Pvt. Ltd,
Rep. By it's Zonal Legal Officer,
Governorpeta Branch, Vijayawada. ...Disputant

And

Sirivella Kiran Kumar & Others ....Opponents

Notice to Opponents 1,2 & 7

1. Sirivella Kiran Kumar, S/o. Ramanjaneyulu, R/o. D. No: 8/208, Masidu Katta, Narpala, Ananthapur, Anathapuram District. (Opponent No.1)
2. Pitti Surya Prakash, S/o. Gopal Reddy, R/o. D. No: 181-A, Mudigal, Kalyanadurgam Mandal, Anathapuram District. (Opponent No.2)
3. Anegondi Anjali Kumari, W/o. Kiran Kumar, R/o. D. No: 8/208, Masidu Katta, Narpala, Ananthapur, Anathapuram District. (Opponent No.7)

Please take notice that the above Claim Petition had filed for recovery of claim amount and the Honourable Deputy Chit Registrar ordered notice to all of you and posted the case to 22-08-2025 for your appearance. So all of you are here by requested to appear before the office of Honourable Deputy Registrar of Chits Vijayawada, D. No. 55-6-7A, Opposite to Priya Childeren Hospital, Pantakaluva Road, Maruthi Colony, Patamata, Vijayawada- 520010 on 22-08-2025 at 11-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By order of the Honourable Deputy Registrar)
Hearing Date: 22-08-2025

A. Prasoon Kumar,
Advocate
Vijayawada

మాట్లాడుతున్న ఎఎస్పీ రోహిత్‌కుమార్‌చౌదరి

ఫ్యాక్షన్ గ్రామాలపై నిఘా

పెద్దవడుగూరు : ఫ్యాక్షన్ గ్రామాలపై ప్రత్యేక నిఘా ఉంచామని ఎఎస్పీ రోహిత్‌కుమార్‌చౌదరి అన్నారు. శనివారం పెద్దవడుగూరు పోలీసుస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు ప్రశాంతంగా ఉండాలంటే అనుమానితులు వ్యక్తుల కదిలికలను పసిగట్టేలా చర్యలు తీసుకోనున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామం ప్రశాంతంగా ఉండాలన్నదే మా ధ్యేయమని అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తీసుకోనున్నట్లు చెప్పారు. అనంతరం ఆయన స్టేషన్లో ఉన్న పలు పెండింగ్ కేసులు, పలు దస్త్రాలను తనిఖీ చేశారు. ఆయన వెంట సీఐ రామసుబ్బయ్య, ఎస్సై ఆంజనేయులు, శిక్షణ ఎస్సై చంద్రశేఖరరెడ్డి ఉన్నారు.

అప్పేచెర్లలో సోదాలు

మండలంలోని ఫ్యాక్షన్ గ్రామం అప్పేచెర్లలో ప్రత్యేక బలగాలతో శనివారం సోదాలు నిర్వహించారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై ఆంజనేయులు తన సిబ్బందితో గ్రామంలో ఉన్న అనుమానితుల ఇళ్లు, రౌడీషీటర్లు. పలు పార్టీల నాయకుల ఇళ్లు, వామిదొడ్డి పలు ప్రాంతాల్లో సోదాలు చేపట్టారు.

మహిళా శక్తి యాప్‌పై అవగాహన

కళ్యాణదుర్గం రూరల్ : స్థానిక ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం మహిళా శక్తి యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పి.హర్షలత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కె.రవిశంకర్, కోనంకి శ్రీధర్, విద్యార్థులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఆఫ్‌లైన్‌లోనే డిగ్రీ అడ్మిషన్లను కొనసాగించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్

సమావేశంలో పాల్గొన్న ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాశక్తి-ఉరవకొండ

డిగ్రీ కళాశాల అడ్మిషన్లను ఆఫ్‌లైన్ విధానంలో కొనసాగించాలని, డిగ్రీలో మేజర్, మైనర్ విధానాన్ని రద్దు చేసి.. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఫిజికల్ డైరెక్టర్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ డిమాండ్ చేశారు. శనివారం ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో దాదాపుగా 600 పైబడి విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులు చదువుకోడానికి అవసరమైన తరగతులు లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా విద్యార్థులకు మరుగుదొడ్లు లేకపోవడం వల్ల విద్యార్థులు బహిరంగ ప్రదేశాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. కళాశాలల్లో విద్యార్థులు క్రీడా రంగంలో రాణించాలంటే క్రీడలకు సంబంధించి శిక్షణ ఇవ్వడానికి పీడీల అవసరం ఉందన్నారు. వెంటనే ప్రభుత్వం పీడీలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణ కేంద్రంకి విద్యను అభ్యసించడానికి వస్తున్న విద్యార్థులు కళాశాల ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకూ ఉండటంతో బస్సు సదుపాయం లేక తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై రెండు నెలలు పూర్తి కావస్తున్నా ఇప్పటి వరకు డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాలకు అనుమతి ఇవ్వకపోవడం దౌర్భాగ్యమైన విషయమన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా రాజేష్, కార్యదర్శిగా ఎస్ఎం హరూన్‌రషీద్, ఉపాధ్యక్షులుగా చిరంజీవి, సహాయ కార్యదర్శిగా కార్తీక్, సిద్ధార్థను ఎన్నుకున్నారు.

వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటా

మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

ప్రజాశక్తి-గుత్తి

వైసిపి కార్యకర్తలకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి భరోసా ఇచ్చారు. శనివారం పట్టణంలోని కేఎం ఫంక్షన్ హాలులో శనివారం వైసిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతిరెడ్డి, పట్టణ,మండల కన్వీనర్లు కె.మధుసూదన్ రెడ్డి,జి. గంగరాజు ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వ హయాంలో గుంతకల్లు నియోజకవర్గంలోని అన్నిగ్రామాల అభివృద్ధికీ పాటుపడ్డానని చెప్పారు. నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాగా స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ నాయకులు నామినేషన్లు వేయకుండా చూస్తానని ఎమ్మెల్యే బెదిరించడం తగదన్నారు. వైసిపి కార్యకర్తలు ఎవరికీ భయపడొద్దని.. తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో మాయమాటలు, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తానని గద్దెనెక్కిన చంద్రబాబు హామీలను మరిచారన్నారు. రాష్ట్రాన్ని పరిపాలించడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. తల్లికి వందనం,ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకాలు కొందరికే వర్తించాయన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భతి అమలు చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బాబు ష్యూరిటీ, మోసం గ్యారెంటీ అనే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జి.విశాలాక్షి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ డి.వన్నూరుబి, వైస్ ఛైర్‌పర్సన్ బి.వరలక్ష్మి, మాజీ ఎంపిపి కోనా మురళీధర్ రెడ్డి, నాయకులు జి.గోవర్ధన్‌రెడ్డి, డి.హుస్సేన్ పీరా, బేడల వెంకటరాముడు, సివి రంగారెడ్డి, ప్రవీణ్‌కుమార్‌యాదవ్, గురుప్రసాద్ యాదవ్, బి.రమేష్‌రెడ్డి, వై.సుభాష్‌రెడ్డి, మైనుద్దీన్, ఎ.దస్తగిరి, ఎస్.రాముయాదవ్, ఎం.శాంతిప్రియ, కౌన్సిలర్లు వి.వరద, వాల్మీకి శివ, ఎన్.ఫారూఖ్, సర్పంచి చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పింగళి వెంకయ్యకు నివాళి

పింగళి వెంకయ్యకు నివాళులర్పిస్తున్న లైబ్రేరియన్ సిబ్బంది

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

స్వాతంత్ర్య సమరయోధులు, జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య 149వ జయంతి వేడుకలు ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం జిల్లా కేంద్రంలో ప్రధాన కార్యాలయంలో పింగళి వెంకయ్య చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి.రమా పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యదర్శి మాట్లాడుతూ పింగళి వెంకయ్య 1876లో మచిలీపట్నంలోని భట్ల పెనుమర్రు గ్రామంలో హనుమంత రాయుడు, వెంకటరత్నం అనే బ్రాహ్మణ దంపతులకు జన్మించారని తెలిపారు. 1921వ సంవత్సరంలో విజయవాడలో జరిగిన ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సమావేశంలో గాంధీజీ వెంకయ్య జాతీయ పతాకం తయారు చేయమని అడిగినప్పుడు కేవలం మూడు గంటల్లో తయారు చేశారని చెప్పారు. పింగళి వెంకయ్య 1906 నుంచి 1922 వరకు భారత జాతీయ ఉద్యమంలోని వివిధ ఘట్టాలలో పాల్గొన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లైబ్రేరియన్ కమ్మన్న, లైబ్రేరియన్ డి.గోవిందు, జూనియర్ అసిస్టెంట్ రామాంజినమ్మ రికార్డ్ అసిస్టెంట్ జి.యం.బాషా, గ్రంథాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గుత్తి : జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకుని ఎపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని పెన్షనర్ల భవనంలో చిత్రపటానికి పూలమాల వేసి వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎపి రాష్ట్ర పెన్షనర్ల సంఘం తాలూకా అదనపు కార్యదర్శి జెన్నే కుళ్లాయిబాబు, తాలూకా కార్యదర్శి కె.రామ్మోహన్, నాయకులు షేక్షావలి, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి, నారాయణశెట్టి, లక్ష్మీనారాయణ రెడ్డి, శామ్యూల్, దేవదాసు పాల్గొన్నారు.

'ఇంటింటికీ సిఎం చంద్రబాబు మోసం'

మహిళలతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ప్రజాశక్తి-నార్పల

ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం చంద్రబాబు చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణరెడ్డి అన్నారు. వైసిపి మండల కన్వీనర్ ఖదర్ వలిఖాన్ ఆధ్వర్యంలో శనివారం మండల పరిధిలోని శోదనపల్లి, మంగపట్నం, గుంజేపల్లి, నల్లపరెడ్డిపల్లి గ్రామాల్లో 'ఇంటింటికీ చంద్రబాబు మోసం-మోసపూరిత హామీలు రీకాలింగ్' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కూటమి ప్రభుత్వ విఫలంపై క్యూఆర్ కోడ్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వేదాంతం నాగరత్నమ్మ, నాగేశ్వరావు, శంకర్ యాదవ్, రాజారెడ్డి, శ్రీరాములు, బయపురెడ్డి, నారాయణరెడ్డి, పక్కిరెడ్డి, శివారెడ్డి ,పాపయ్య, ఎలప నాయుడు, పోలయ్య, లక్ష్మీరెడ్డి, నాగలింగారెడ్డి, వెంకటేష్, సూర్యనారాయణ, మన్నీల శివయ్య, దాడితోట బాషా, బాలనాగి బయన్న, అమీర్‌బాషా, గుత్తి గోపాల్ రెడ్డి, బాలనాగి రామాంజనేయులు, రాముడు, జిలాన్‌బాషా, భాస్కర్‌నాయుడు, రామాంజనేయులు, ముచ్చుకుంటపల్లి వెంకట నారాయణరెడ్డి, రామాంజనేయులు, చిలముకూరి గోపాల్, ఈడిగా ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

ప్రజాశక్తి-అనంతపురం

పుట్టిన వెంటనే తల్లిపాలు పట్టించడమే బిడ్డకు శ్రేయస్కరమని అనంతపురం అర్బన్ 1వ సెక్టార్ సూపర్‌వైజర్ హేమలత సూచించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా నగరంలోని వీధుల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాట్లాడుతూ పుట్టిన బిడ్డతోపాటు తల్లి ఆరోగ్యాన్ని కూడా కాపాడాల్సిన బాధ్యత తీసుకోవడమే తల్లిపాల వారోత్సవాల ముఖ్య ఉద్దేశమన్నారు. తల్లి పాలు బిడ్డకు ఇవ్వడం వల్ల రొమ్ము క్యాన్సర్ రాకుండా అరికట్టవచ్చన్నారు. అంతేగాకుండా తల్లిపాలు ఇవ్వడం వల్ల బిడ్డకూ బిడ్డకూ కాన్పుల్లో ఎడం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యాయులు నరేంద్రకుమార్, అంగన్వాడీ వర్కర్లు జయకుమారి, లక్ష్మీదేవి, రమ్మీ జాబి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

యాడికి : మండల కేంద్రంలోని కమలపాడు రోడ్డులో ఉన్న అంగన్వాడీ కేంద్రం పరిధిలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ విజయకుమార్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు మహాలక్ష్మి, గీతిక, కుమారి, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ : తల్లిపాలతోనే చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శ్రీదేవి అన్నారు. శనివారం మండల పరిధిలోని లత్తవరం గ్రామంలో నింబగల్లు సెక్టార్‌లో తల్లిపాల వారోత్సవాలపై

వారోత్సవాల్లో వక్తలు

చేపట్టాల్సిన విధివిధానాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

పామిడి : మండల కేంద్రంలోని అంగన్వాడీ-4, పొగరూరు, పి.కొండాపురం గ్రామంలోని అంగన్వాడి సెంటర్లలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లక్ష్మీనారాయణమ్మ మాట్లాడుతూ తల్లి ముర్రుపాల ప్రాముఖ్యత, వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో అంగన్వాడీ కార్యకర్తలు సుంకమ్మ, షర్మస్ బి, జయంతి, సేకున్‌బి, భారతి, శివలక్ష్మి, హెల్పర్లు కీర్తి, ఆశావర్కర్లు నాగమణి, భారతి, రాజేశ్వరి, రమాదేవి, సువర్ణ, ఎఎన్ఎంలు రేణుక, వాణి, నాగ మునేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణదుర్గం రూరల్ : సిడిపిఒ లక్ష్మీప్రసన్న ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గైనకాలజిస్టు శశికళ, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్, సూపర్‌వైజర్ రాధ, తదితరులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : తల్లిపాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యమని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి అన్నారు. శనివారం మండల పరిధిలోని అనిమిరెడ్డిపల్లి అంగన్వాడి సెంటర్‌లో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం పార్వతి, మహిళా పోలీస్ పావని, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పెద్దవడుగూరు : పుట్టిన బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరంగా ఉంటాయని వైద్యులు శ్రీనివాసబాబు, త్రివేణి సూచించారు. శనివారం మండలంలోని కిష్టిపాడులో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అనంతరం పాల విశిష్టతను వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఆరోగ్య బోధకుడు విజయభాస్కర్, ఆరోగ్య విస్తరణాధికారిణి ఓబుళమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురంలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

కళ్యాణదుర్గంలో పోస్టర్లను విడుదల చేస్తున్న అధికారులు


పామిడిలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్వాడీలు

వినతిపత్రాలు స్వీకరిస్తున్న టిడిపి నాయకులు

'మీ సమస్య-మా బాధ్యత'

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు శనివారం మండలంలోని సింగంపల్లి, సింగంపల్లి తండాలో 'మీ సమస్య మా బాధ్యత' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నరసింహచౌదరి, నాయకులు గడిపూటి నారాయణస్వామి, వెంకటనారాయణ, వడ్డే నాగేంద్ర, బిల్లే బాలఉజ్జినప్ప, కందుల ఓబుళపతి, వెంకటేష్ నాయక్, మంగళ ఆనంద్, రామకృష్ణ, శ్యామ్‌చౌదరి, నరసింహులు, శీనానాయక్, వెంకటేష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

నేమకల్లుకు భక్తుల తాకిడి

బొమ్మనహాల్ : శ్రావణమాసం రెండో శనివారాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని నేమకల్లు ఆంజనేయస్వామికి భక్తులు తాకిడి పెరిగింది. భక్తులు భారీగా తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేసినట్లు ఆలయ అధికారి నర్సింహారెడ్డి తెలిపారు. విప్ కాలవ శ్రీనివాసులు కుటుంబ సమేతంగా వచ్చి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.

వృద్ధాశ్రమానికి విరాళం

నార్పల : మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై వింగ్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి దంపతుల కుమారుడు ఆలూరు విరాట్ పుట్టినరోజు సందర్భంగా మండలంలోని కురగానపల్లిలో ఉన్న చెన్నకేశవ వృద్ధాశ్రమానికి శనివారం రూలక్ష విరాళం అందజేశారు. ఈమేరకు అనంతపురంలోని పద్మావతి స్వగృహంలో ఆశ్రమ నిర్వాహకులు ప్రవంతి చంద్రశేఖర్‌రెడ్డికి సంబంధిత మొత్తాన్ని అందజేశారు.

విరాళం చెక్కు అందజేస్తున్న జొన్నలగడ్డ పద్మావతి

పేద విద్యార్థులకు చేయూతనిద్దాం

కళ్యాణదుర్గంటౌన్ : పేద విద్యార్థుల చదువులకు అందరం చేయూతనిద్దామని వెటర్నరీ లైవ్ స్టాక్ అసిస్టెంట్ రామ్మూర్తి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక సాంఘిక సంక్షేమ సంఘం వసతి గృహంలో చదువుతున్న విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. వెటర్నరీ శాఖ ఎడిఎ శ్రీనివాసుల గుప్తా సహకారంతో 200 మంది విద్యార్థినులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు రామ్మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ సూరాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్తలు

గరుడ వాహనంలో విహరిస్తున్న స్వామివారు

లక్ష్మీనరసింహస్వామి గరుడసేవ

రాయదుర్గం రూరల్ : మండల పరిధిలోని మల్లాపురం గ్రామంలో వెలసిన లక్ష్మీ నరసింహస్వామి గరుడ వాహనసేవను శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు రామమూర్తి స్వామి ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాతసేవ, పంచామృతభిషేకం, పుష్ప అలంకరణ, నైవేద్యం పూజలు చేశారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు తిప్పేస్వామి, ఉపాధ్యక్షులు ధర్మన్న, కోశాధికారి సత్యనారాయణ, నరసింహులు, కార్యదర్శి గురు, సభ్యులు కమలాక్షుడు, గురునాథ్‌రెడ్డి, రామిరెడ్డి, వెంకటరెడ్డి, ఆనందరెడ్డి, చౌడప్ప, వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.

ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్ తనిఖీ

బుక్కరాయసముద్రం : మండల కేంద్రంలోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ పోలీస్‌స్టేషన్‌ను అనంతపురం ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీరామ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బుక్కరాయసముద్రం ఎక్సైజ్ ఇన్స్‌పెక్టర్ నాగ సునీతారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలిస్తున్న ఎక్సైజ్ అధికారులు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

బెలుగుప్ప : కళ్యాణదుర్గంలోని మారంపల్లి కాలనీలో ఉన్న ఎపి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థులకు బెలుగుప్ప ఎస్ఐ శివ రూ.15వేలు విలువజేసే స్టడీ మెటీరియల్‌ను శనివారం అందజేశారు. ఈమేరకు సబ్ డివిజనల్ విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు మోహన్, పాఠశాల ప్రిన్సిపాల్ నాగరాజుతో కలిసి స్టడీ మెటీరియల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కుళ్లాయిస్వామి, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

సమాచార హక్కు చట్టం కీలకం

ఆర్ట్స్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సహదేవుడు

ప్రజాశక్తి-అనంతపురం

సమాజంలో పరిపాలన వ్యవస్థను సమర్థవంతంగా నడపడంలో సమాచారం హక్కు చట్టం చాలా కీలకమైన పాత్ర పోషిస్తుందని ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ సహదేవుడు తెలిపారు. సమాచార హక్కు చట్టాన్ని స్థాపించి 20ఏళ్ల అవుతున్న సందర్భంగా శనివారం కళాశాలలో విద్యార్థులకు జిల్లాస్థాయి పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఒక చిన్న సమస్యను కూడా సమాచార హక్కు చట్టం ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని, ఇది సామాన్యులకు ఒక ఆయుధం లాంటిదన్నారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్‌సి కోఆర్డినేటర్ అహ్మద్, జిఎల్ఎన్ ప్రసాద్, శ్రీదేవి, వెంకటనారాయణ, నాగార్జున, అధ్యాపకులు శ్రీధర్, రంగనాయకులు పాల్గొన్నారు.

బహుమతులు పొందిన విద్యార్థులతో అతిథులు